మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి : 01 సంచిక :63 | ఆదివారం , 02 ఫిబ్రవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-




# రూ. 50.65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్


కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తంగా రూ. 50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ. 34,20,409 కోట్లుగా అంచనా వేశారు. మూలధన వసూళ్లలో రూ. 16,44,936 కోట్లుగా ఉండబోతున్నట్లు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి నిధులు కేటాయించారు.ఆ తర్వాత గ్రామీణాభివృద్ధికి నిధులు కేటాయించారు. శాస్త్ర, సాంకేతిక రంగానికి రూ. 55 వేల కోట్లు కేటాయించినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు.



2లో

## రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ 2025-26లో రైతులకు శుభవార్త చెప్పింది. కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితిని కేంద్రం పెంచింది. ఇప్పటి వరకు ఇచ్చే 3 లక్షల రూపాయలను ఐదు లక్షల రూపాయలకు పెంచుతున్నట్టు కేంద్రం తన బడ్జెట్‌లో ప్రకటించింది. భారతదేశ సాంప్రదాయ పత్తి పరిశ్రమను ప్రోత్సహించడంపై మోదీ సర్కార్ ఫోకస్ చేసింది. పత్తి ఉత్పత్తికి 5 సంవత్సరాలలో చేయూత అందించడంపై ప్రభుత్వం దృష్టిసారించింది.



2లో

## ఎంఎస్ఈలు, స్టార్టప్‌లకు రూ.20 కోట్ల వరకు రుణాలు

దేశంలో పెట్టుబడులతో పాటు స్టార్టప్ లకు కేంద్రం ఊతమిచ్చింది. ఈసారి చిన్న తరహా, స్టార్టప్‌లపై కేంద్రం ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి బడ్జెట్ లో వరాలు ప్రకటించింది. వారి కోసం ప్రత్యేక ఫండ్ ఇవ్వనున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. ఎంఎస్ఈలు, స్టార్టప్‌లు 20 కోట్ల వరకు రుణాలు మంజూరు చేస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వారికి ప్రత్యేక క్రెడిట్ కార్డులు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు.



2లో

## సీనియర్ సిటిజన్లకు గుడ్ న్యూస్

2025-26 బడ్జెట్‌లో సీనియర్ సిటిజన్లకు TDS డిడక్షన్‌ను రూ. 50,000 నుంచి రూ. 1,00,000 కు పెంచినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంటులో తన 2025 బడ్జెట్ ప్రసంగంలో సీనియర్ సిటిజన్లకు TDS అద్దెపై వార్షిక పరిమితిని 6 లక్షలకు పెంచినట్లు సీతారామన్ తెలిపారు.



2లో

## రూ. 12.75 లక్షలకు సున్నా పన్ను

2025 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను విధానానికి సంబంధించి కీలక మార్పులు చేసింది. ఇక్కడ మధ్యతరగతి వర్గానికి, వేతన జీవులకు ఊరట కలిగించేలా కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు ఆదాయంపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అయితే ఇదే సమయంలో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75 వేలుగా ఉండగా.. దీనిని పన్ను వర్తించే ఆదాయంపై తగ్గించుకోవచ్చు. అప్పుడు రూ. 12.75 లక్షల వరకు ఆదాయంపై పైసా టాక్స్ కట్టాల్సిన పని లేదని వెల్లడించారు. అంటే అంతకుముందు పన్ను విధానంలో రూ. 7 లక్షల వరకు టాక్స్ రిబేట్ ఉండగా.. ఇప్పుడు దీనిని రూ. 12 లక్షలకు పెంచారు. అయితే కనీస పన్ను మినహాయింపు పరిమితిని పెద్దగా పెంచలేదు. టాక్స్ శ్లాబుల్లో కూడా సవరణలు చేసిన సంగతి తెలిసిందే.

2లో

## ధరలు పెరిగే వస్తువులేంటీ? రేట్లు తగ్గే గూడ్స్ ఏంటీ?

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను సమర్పించారు. ఇందులో సామాన్యులకు ఊరటనిచ్చేలా పలు ప్రకటనలు చేశారు. సీతారామన్ మొబైల్ ఫోన్లలో ఉపయోగించే కాంపోనెంట్లపై పన్ను మినహాయింపు ఇచ్చారు. దీంతో స్మార్ట్‌ఫోన్‌ల ధర తగ్గుతుంది. కొత్త ఫోన్‌ను కొనుగోలు చేయడానికి వినియోగదారులు తక్కువ డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఓపెన్ సేల్స్‌పై బేసిక్ కస్టమ్ డ్యూటీని 5 శాతం నుంచి 2.5 శాతానికి తగ్గించడం వల్ల, LCD మరియు LED TV ధరలు కూడా తగ్గుతాయి.

2లో



## ఎమ్మెల్యేల రహస్య భేటీ



3లో

## పార్టీ నడిపే తీరు ఇదేనా

ఆన్లైన్ పోల్ పై మహేశ్‌కుమార్‌గౌడ్, మన్నె సతీశ్‌పై రేవంత్ ఆగ్రహం



2లో

## నేటిమాట

ఆత్మవిశ్వాసం మనిషికి పెట్టని ఆభరణం.



-వివేకానంద

# అడిగిందేంటి? ఇచ్చేందేంటి?..

### కేంద్ర బడ్జెట్‌పై సీఎం రేవంత్, శ్రీధర్ బాబు



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన కేటాయింపులపై మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. శనివారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వారితో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రం పంపిన విజ్ఞప్తులు, కేంద్రం ఇచ్చిన నిధుల వ్యత్యాసంపై చర్చించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్నారు సీఎం రేవంత్. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే పెద్ద పీట వేశారన్నారు. మిగిలిన రాష్ట్రాలను పూర్తిగా విస్మరించారన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ చెప్పారు.

2లో

## బడ్జెట్‌లో తెలంగాణ అనే పదమే ఉచ్చరించలేదు : కేటీఆర్



కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారుకు తెలంగాణ అంటే ఎంత చిన్నచూపో మరోసారి పార్లమెంట్ సాక్షిగా ఈ బడ్జెట్ రుజువుచేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. గత బడ్జెట్ మాదిరిగానే ఈ సారి కూడా కనీసం తెలంగాణ అనే పదమే ఉచ్ఛరించలేదని.. ఈ బడ్జెట్ లోనైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వైపు కన్నెత్తైనా చూస్తుందేమో అని నాలుగు కోట్ల ప్రజలు ఎదురుచూశారన్నారు. కానీ అందరి ఆశలపై కేంద్ర ప్రభుత్వం మళ్లీ నీళ్లు చల్లిందన్నారు.

2లో

## బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? - హరీష్ రావు



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపించారని తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. ఈ బడ్జెట్‌ను బీజేపీ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నదని హరీశ్ రావు ట్వీట్ చేశారు. కేంద్ర సర్కారు పదే పదే చెబుతున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా? అని అన్నారు.

ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించిన కేంద్ర సర్కారు.. ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని హరీశ్ రావు చెప్పారు. దేశమంటే మట్టి కాదోయో దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్, దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరమని విమర్శించారు.

2లో

# బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి



2లో

ఇవాళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతా రామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే బడ్జెట్ విషయంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి పెద్దగా ప్రస్తావన లేదు. తెలంగాణలో రైల్వే కనెక్టివిటీ, గిరిజన యూనివర్సిటీ, గోదావరి- మూసీ అనుసంధానం, మెట్రో-2 ప్రాజెక్ట్ ఇలా ముఖ్యమైన వాటికి సంబంధించి ఎలా ప్రస్తావన రాలేదు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ సీనియర్ నేతల కేంద్ర బడ్జెట్‌పై ఫైరవుతున్నారు.కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్‌లో కేటాయింపులకు సంబంధించి త్వరలో ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే వరాలు దక్కాయి. తెలంగాణకు కనీసం కేటాయింపులు దక్కకపోవడంతో కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు మండిపడుతున్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ రాష్ట్రం వాటా 5 శాతం. అయితే జీడీపీలో ఇంత శాతం ఉన్నా నిధులు రాకపోవడంపై కాంగ్రెస్ నేతలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ. 26వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారు. గతంలో కంటే 12శాతం పన్నులు ఎక్కువ పెరిగినా రాష్ట్రంపై చిన్నచూపు దేనికని ప్రశ్నిస్తున్నారు. బడ్జెట్‌లో కనీసం తెలంగాణ అనే పేరు కూడా ఎత్తకపోవడంపై నాయకులు ఫైర్‌లో ఉన్నారు.

## బడ్జెట్ ద్వారా తెలంగాణకు కూడా లబ్ధి.. -కిషన్ రెడ్డి



కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైందని.. ఇది మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్ధి గురించి మీడియా సమావేశంలో వివరించారు. ఈ బడ్జెట్ లో కేంద్రం పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చిందని ఆయన తెలిపారు. మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ ఇది అని ఆయన పేర్కొన్నారు.

2లో

# రూ. 50.65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్

మొదటి పేజీ తరువాయి

## బడ్జెట్ 2025 సమగ్ర స్వరూపం

రెవెన్యూ వసూళ్లు రూ. 34,20,409 కోట్లు
పన్ను వసూళ్లు రూ. 28,37,409 కోట్లు
పన్నేతర వసూళ్లు రూ. 5,83,000 కోట్లు
మూలధనం వసూళ్లు రూ. 16,44,936 కోట్లు
రుణాల రికవరీ రూ. 29 వేల కోట్లు
ఇతర వసూళ్లు రూ. 47 వేల కోట్లు
అప్పులు, ఇతర వసూళ్లు రూ. 15,68,936 కోట్లు
మొత్తం ఆదాయం రూ. 50,65,345 కోట్లు
మొత్తం వ్యయం రూ. 50,65,345 కోట్లు

## రెవెన్యూ ఖాతా రూ. 39,44,255 కోట్లు

వడ్డీ చెల్లింపులు రూ. 12,76,338 కోట్లు
మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు రూ. 4,27,192 కోట్లు
మూలధన ఖాతా రూ. 11,21,090 కోట్లు
వాస్తవ మూలధన వ్యయం రూ. 15,48,282 కోట్లు
రెవెన్యూ లోటు రూ. 5,23,846 కోట్లు
నికర రెవెన్యూ లోటు రూ. 96,654 కోట్లు
ద్రవ్య లోటు రూ. 15,68,936 కోట్లు
ప్రాథమిక లోటు రూ. 2,92,598 కోట్లు

## కేటాయింపులు

రక్షణ రంగం – రూ. 4,91,732 కోట్లు
గ్రామీణాభివృద్ధి – రూ. 2,66,817 కోట్లు
హోం శాఖ –రూ. 2,33,211 కోట్లు
వ్యవసాయ, అనుబంధ రంగాలు – రూ. 1,71,437 కోట్లు
విద్యారంగం – రూ. 1,28,650 కోట్లు
ఆరోగ్య రంగం – రూ. 98,311 కోట్లు
పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు
ఐటీ, టెలికాం – రూ. 95,298 కోట్లు
ఇంధన రంగం – రూ. 81,174 కోట్లు
వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు – రూ. 65,553 కోట్లు
సామాజిక, సంక్షేమ రంగం– రూ. 60,052 కోట్లు
శాస్త్ర, సాంకేతిక రంగం – రూ. 55,679 కోట్లు

# రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

మొదటి పేజీ తరువాయి

జిల్లాలను అభివృద్ధి చేసి వలసలను అరికట్టేందుకు దేశవ్యాప్తంగా 100 జిలాల్లోల ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పెట్టబోతున్నట్టు ఆర్థికమంత్రి ప్రకటించారు. దీని ద్వారా 17 కోట్ల మంది రైతులకు ప్రయోజనం లభించనుంది. ప్రజలకు తక్కువ ధరకే ఎరువులు అందించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈశాన్య రాష్ట్రాల్లో కేంద్రం మూడు యూరియా ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నట్టు నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు.

ఈసారి చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలతో పాటు స్టార్టప్‌లపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. వారి కోసం కేంద్రంలో ప్రత్యేక ఫండ్ పెట్టనుంది. ఎంఎస్ఈలు, స్టార్టప్‌లకు గరిష్టంగా 20 కోట్ల రుణాలు ఇవ్వనుంది. వారికి సైతం కిసాన్ క్రెడిట్ కార్డ్ తరహాలో ప్రత్యేక క్రెడిట్ కార్డులు జారీ చేయాలని చూస్తున్నట్లు కేంద్ర మంత్రి నిర్మల పేర్కొన్నారు.

# అడిగిందేంటి? ఇచ్చేందేంటి?..

## కేంద్ర బడ్జెట్‌పై సీఎం రేవంత్, శ్రీధర్ బాబు



### అడిగిందేదీ ఇవ్వలేదు: మంత్రి శ్రీధర్ బాబు

కేంద్ర బడ్జెట్?లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు మంత్రి శ్రీధర్ బాబు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతం ఉన్నప్పటికీ ఆ మేరకు కూడా నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ. 26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని తెలిపారు. గతంలో కంటే ఇది 12 శాతం మేర పెరిగినా.. రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారన్నారు మంత్రి శ్రీధర్ బాబు. బీజేపీకి 8 ఎంపీలను ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోడీ సహా కేంద్రమంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారని చెప్పారు.

హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ. 17,212 కోట్లు కేటాయించాలని కోరినా.. రూపాయి కూడా ఇవ్వలేదని శ్రీధర్ బాబు కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా.. బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

# రూ. 12.75 లక్షలకు సున్నా పన్ను

మొదటి పేజీ తరువాయి

అయితే ఇక్కడ పన్ను విధానంలో మార్పులు చేసిన నేపథ్యంలో.. పన్ను లెక్కలు ఎలా ఉంటాయో తెలుసుకోవాలి. కొత్త పన్ను విధానం ఎంచుకున్నట్లయితే అప్పుడు మీ ఆదాయంపై ఎంత టాక్స్ చెల్లించాలి అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. ఇక్కడ రూ. 12 లక్షలపైన ఆదాయం ఉన్న వారికి మాత్రం.. అన్ని పన్ను శ్లాబుల ఆధారంగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

అంటే ఇక్కడ రూ. 12 లక్షలపైన ఆదాయం ఉన్నట్లయితే అప్పుడు రూ. 4 లక్షల వరకు ఆదాయంపై జీరో టాక్స్, రూ. 4–8 లక్షల ఆదాయంపై 5 శాతం, రూ. 8–12 లక్షల ఆదాయంపై 10 శాతం, రూ. 12–16 లక్షలపై 15 శాతం, రూ. 16–20 లక్షల ఆదాయంపై 20 శాతం, రూ. 20–24 లక్షల ఆదాయంపై 25 శాతం, రూ. 24 లక్షలపైన అయితే 30 శాతం టాక్స్ లెక్కన చెల్లించాల్సి ఉంటుంది.

అయితే ఇప్పుడు కొత్త లెక్కల ప్రకారం.. రూ. 12 లక్షల ఆదాయంపై ఎంత టాక్స్ పడుతుంది. రూ. 13 లక్షలపై ఎంత పన్ను చెల్లించాలో తెలుసుకుందాం. నిర్మలా సీతారామన్ చెప్పినట్లు రూ. 12.75 లక్షల వరకు ఎలాంటి టాక్స్ పడదు. ఇక్కడ పాత పన్ను రేట్లతో పోలిస్తే ఇప్పుడు రూ. 80 వేల వరకు పన్ను ఆదా అవుతుందని నిర్మలమ్మ ప్రకటించారు. రూ. 18 లక్షల వార్షికాదాయంపై రూ. 70 వేలు ఆదా, రూ. 25 లక్షల వార్షికాదాయం ఉన్నట్లయితే రూ. 1.10 లక్షలు ఆదా చేసుకోవచ్చని నిర్మలా సీతారామన్ తెలిపారు.

మరి రూ. 12 లక్షలు దాటితే రూ. 13 లక్షల ఆదాయంపై టాక్స్ లెక్కలు చూద్దాం.

రూ. 13 లక్షల ఆదాయంపై టాక్స్ ఎలా లెక్కించాలంటే.. ముందుగా ఇందులో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75 వేలు తీసేయాలి. అప్పుడు పన్ను వర్తించే ఆదాయం రూ. 12,25,000 అవుతుంది. ఇక్కడ టాక్స్ రిబేట్ రూ. 12 లక్షలు ఉంది కదా.. పైన రూ. 25 వేలకే టాక్స్ పడుతుందనుకోవద్దు. ఇక్కడ లెక్కలు వేరే ఉంటాయి. మిగతా పన్ను శ్లాబుల్ని అన్నీ కలిపి లెక్కిస్తారు.

# ఎంఎస్ఈలు, స్టార్టప్‌లకు రూ.20 కోట్ల వరకు రుణాలు

మొదటి పేజీ తరువాయి

### రూ.10 కోట్లకు కేంద్రం రుణాలు

చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలకు ఎంఎస్ఎంఈ రుణం రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు కేంద్రం రుణాలు ఇస్తామని తెలిపింది. వీటితో పాటు డెయిరీ, ఫిషరీకి రూ.5 లక్షల వరకు రుణం ఇవ్వనుంది. మరోవైపు అస్సాంలోని నామ్‌రూప్‌లో యూరియా ప్లాంట్ ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా యువ వ్యాపారవేత్తలను ప్రోత్సహించి, వారి కాళ్ల మీద నిలబడేలా ప్రోత్సహించేందుకు స్టార్టప్‌లకు రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించింది.

తోలు పథకం ద్వారా 22 లక్షల మందికి ఉపాధి లభించనుంది. భారతదేశాన్ని టాయ్ హబ్‌గా మారుస్తామని కేంద్ర మంత్రి నిర్మలమ్మ చెప్పారు. బొమ్మల తయారీ కోసం జాతీయ ప్రణాళిక రూపకల్పన చేస్తామన్నారు. అతి పెద్ద లాజిస్టిక్ వ్యవస్థ పోస్టల్ శాఖ అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోస్టల్ శాఖను మార్చడానికి తాము సిద్ధమని చెప్పారు. దానిని దేశంలోనే అతి పెద్ద లాజిస్టిక్ వ్యవస్థ తీర్చిదిద్దేందుకు బడ్జెట్‌లో ప్రతిపాదించింది.

# ధరలు పెరిగే వస్తువులేంటీ? రేట్లు తగ్గే గూడ్స్ ఏంటీ?

### కంపెనీలు డిమాండ్ చేశాయి

స్మార్ట్‌ఫోన్ కంపెనీలు చాలా కాలంగా ప్రభుత్వం నుంచి ఉపశమనం కోరుతున్నాయి. బడ్జెట్‌కు ముందు కూడా కంపెనీలు ఇదే డిమాండ్‌ను ప్రభుత్వానికి పునరుద్ఘాటించాయి. బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ కంపెనీలకు ఊరటనిచ్చింది. అదేవిధంగా ఎలక్ట్రానిక్స్ వస్తువులపై కూడా సుంకాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కూడా ఈ డిమాండ్‌ను అంగీకరించింది, ఆ తర్వాత దేశంలో ఎల్‌సిడి, ఎల్ఇడి టీవీ ధరలు తగ్గుతాయి.

### బ్యాటరీ తయారీకి ప్రాధాన్యత

సీతారామన్ తన ప్రసంగంలో ఎలక్ట్రిక్ వెహికల్ (%జుఎ%) బ్యాటరీ తయారీకి 35 అడిషనల్ క్యాపిటల్ గూడ్స్, మొబైల్ ఫోన్ బ్యాటరీ తయారీకి 28 అడిషనల్ క్యాపిటల్ గూడ్స్‌ను ప్రతిపాదించారు. వీటిలో లిథియం–అయాన్ బ్యాటరీలను తయారు చేసే దేశీయ తయారీదారులకు స్థానం కల్పించనున్నారు. దీని వల్ల దేశంలో మొబైల్ బ్యాటరీల తయారీ ఖర్చు తగ్గుతుంది, ఇది నేరుగా వినియోగదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

### భారత్ స్మార్ట్ ఫోన్ దిగుమతులు తగ్గుదల

బడ్జెట్‌కు ముందు జరిగిన ఆర్థిక సర్వేలో భారత్ స్మార్ట్‌ఫోన్ దిగుమతులపై ఆధారపడటాన్ని చాలా వరకు తగ్గించిందని వెల్లడించింది. ఇప్పుడు 99 శాతం స్మార్ట్‌ఫోన్‌లు దేశీయంగానే తయారవుతున్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో 33 కోట్ల మొబైల్ యూనిట్లు తయారయ్యాయి. వీటిలో 75 శాతం మోడల్స్ 5జీ ఎనేబుల్డ్‌గా ఉన్నాయి. ఈ ఏడాది భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్ విలువ 50 బిలియన్ డాలర్లను దాటుతుందని కొద్ది రోజుల క్రితం ఒక నివేదిక వచ్చింది.



# సీనియర్ సిటిజన్లకు గుడ్ న్యూస్

2025–26 బడ్జెట్‌లో సీనియర్ సిటిజన్లకు TDS% డిడక్షన్‌ను రూ. 50,000 నుంచి రూ. 1,00,000 కు పెంచినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంటులో తన 2025 బడ్జెట్ ప్రసంగంలో సీనియర్ సిటిజన్లకు TDS అద్దెపై వార్షిక పరిమితిని 6 లక్షలకు పెంచినట్లు సీతారామన్ తెలిపారు.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, “TDS డిడక్షన్ రేట్లు పరిమితుల సంఖ్యను తగ్గించడం ద్వారా మూలం వద్ద పన్ను మినహాయింపులు ( హేతుబద్ధీకరించాలని ప్రతిపాదిస్తున్నాను. ఇంకా, మెరుగైన స్పష్టత, ఏకరూపత కోసం పన్ను మినహాయింపు కోసం థ్రెషోల్డ్ మొత్తాలను పెంచుతాం. సీనియర్ సిటిజన్లకు వడ్డీపై పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుత రూ. 50,000 నుంచి రూ. 1,00,000 కు రెట్టింపు చేస్తున్నాం.”

అద్దెపై TDS వార్షిక పరిమితిని రూ. 2.40 లక్షల నుంచి రూ. 6 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఈ పెరుగుదల TDSకు లోబడి లావాదేవీల సంఖ్యను తగ్గిస్తుందని, తద్వారా చిన్న పన్ను చెల్లింపుదారులు ఉపశమనం పొందుతున్నారని ఆమె వివరించారు. “

“TDSసరళీకృత చెల్లింపు పథకం(TDS) కింద చెల్లింపులపై పరిమితిని రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని ప్రతిపాదించాం. విద్యా ప్రయోజనాల కోసం చెల్లింపులపై TCS ని కూడా తొలగించాలని నేను ప్రతిపాదిస్తున్నాను, వస్తువుల అమ్మకానికి సంబంధించిన ఏదైనా లావాదేవీపై TDS, TCS రెండూ వర్తిస్తాయి. అటువంటి సమ్మతి ఇబ్బందులను నివారించడానికి, TDSని తొలగించాలని నేను ప్రతిపాదిస్తున్నాను. అధిక తగ్గింపు నిబంధనలు ఇప్పుడు పాన్ లేని కేసుల్లో మాత్రమే వర్తిస్తాయని కూడా నేను ప్రతిపాదిస్తున్నాను.”

జూలై 2024లో స్టేట్‌మెంట్ దాఖలు చేయడానికి గడువు తేదీ వరకు TDS చెల్లింపు కోసం జరిగే జాప్యం ఇకపై నేరం కాదు. TDS నిబంధనలకు కూడా అదే సడలింపును అందించాలని నేను ప్రతిపాదిస్తున్నాను” అని ఆమె చెప్పారు.


# బడ్జెట్‌లో తెలంగాణ అనే పదమే ఉచ్ఛరించలేదు : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

రానున్న ఎన్నికల కోసం బీహార్ కు బంగారుపల్లెంలో వడ్డించి.. తెలంగాణకు మాత్రం అన్యాయం చేసిందన్నారు. తెలంగాణకు ఐఐటీ, ఐఐఎం, ఐసర్, ఎన్ఐడీ, ట్రిపుల్ ఐటీ వంటి ఉన్నత విద్యాసంస్థల్లో ఏదీ ఇవ్వకపోవడం ఇక్కడి విద్యార్థులకు, యువతకు, వారి తల్లిదండ్రులకు తీవ్ర అన్యాయం చేయడమే అన్నారు.

దేశ అత్యున్నత చట్టసభలో హామీ ఇచ్చిన విభజన హక్కులను కూడా కేంద్ర ప్రభుత్వం నెరవేర్చకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటి హామీలు ఇన్నాళ్లయినా అమలు చేయని బీజేపీని ఇకపై రాష్ట్ర ప్రజలు నమ్మరన్నారు. పక్కనున్న విశాఖ ఉక్కు కర్మాగారానికి నిధుల సహాయం అందిస్తూ తెలంగాణకు మొండి చూపించారన్నారు. కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యతలు, కేటాయింపులు చూస్తే, కేవలం బీజేపీ పాలిత రాష్ట్రాలకు పెద్దపీట వేసి, బడ్జెట్ లో ఇతర రాష్ట్రాలకు అన్యాయం చేయడం సరైన సంస్కృతి కాదన్నారు. దేశం ఖజానా నింపే దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సమాఖ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమంటూ మండిపడ్డారు.

# బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా?- హరీష్ రావు



మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ అవసరాలు తీర్చుకుంటోందని చెప్పారు. 2024లో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారని. 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? అని అన్నారు. యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని నిలదీశారు.

బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? అని హరీశ్ రావు అన్నారు. ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉందని చెప్పారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లని నిలదీశారు. తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించిందని చెప్పారు.

ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్ లో బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారని హరీశ్ రావు అన్నారు. నమ్మి 16 సీట్లలో కాంగ్రెస్, బీజేపీని గెలిపిస్తే, ఇద్దరూ కలిసి తెలంగాణకు మొండి చెయ్యి ఇచ్చారని విమర్శించారు. 8 మంది బిజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవని చురకలు అంటించారు.

# బడ్జెట్ ద్వారా తెలంగాణకు కూడా లబ్ధి.. కిషన్ రెడ్డి

ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం మోడీ సర్కార్ రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇచ్చిందన్నారు. ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుని ప్రజలకు ఎంతో మేలు చేసిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కరోనా, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నామయ్యాయన్నారు.

తెలంగాణకు ఏమి ఇచ్చారని కొందరు ప్రశ్నిస్తున్నారని.. అయితే ఇది రాష్ట్ర బడ్జెట్ కాదని.. కేంద్ర బడ్జెట్ అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు. కేంద్రం అమలు చేసే అన్నిపథకాల్లో తెలంగాణ భాగస్వామిగా ఉంటుందన్నారు. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50 లక్షల కోట్లు కేటాయించారని తెలిపారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో 10 లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయని.. దేశవ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయన్నారు. వీటి కోసం రూ.10 వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుందని కేంద్ర మంత్రి వివరించారు. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణ లబ్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర సర్కారు ఏ సంస్కరణలు తీసుకొచ్చినా.. తెలంగాణ రాష్ట్రంతో పాటు ప్రజలకు ఖచ్చితంగా ఉంటుందన్నారు. కేంద్ర పథకాల పరిధిని నిధుల వాటాను బడ్జెట్ లో పెంచాలని వెల్లడించారు. తెలంగాణకు రూ.10 వేల కోట్లు రాబోతున్నాయని చెప్పారు. గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తామని బడ్జెట్ లో మోడీ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. తెలంగాణలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్ కు అమృత్ పథకం కింద లబ్ధి చేకూరుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. స్వనిధి పథకం వీధి వ్యాపారులకు లబ్ధి చేకూరుతుందన్నారు.

# పార్టీ నడిపే తీరు ఇదేనా

## ఆన్లైన్ పోల్ పై మహేశ్‌కుమార్‌గౌడ్, మన్నె సతీశ్‌పై రేవంత్ ఆగ్రహం



కాంగ్రెస్ నిర్వహించిన ఆన్‌లైన్ పోలింగ్‌పై సీఎం రేవంత్ సీరియస్ అయినట్టు తెలిసింది. సోషల్ మీడియాలో బలహీనంగా ఉన్నామని తెలిసినా కూడా ఏ ధైర్యంతో ఆన్‌లైన్ పోలింగ్ నిర్వహించారని ఆయన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. తాను ఏడాది కాలంగా పడిన కష్టాన్ని ఒక్క రోజులో గంగపాలు చేశారని, అసలు ఈ పోల్ ఇప్పుడు అవసరమా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. కనీస ఆలోచన లేకుండా చేసిన పనికి దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం పరువు పోయిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేసినట్టు గాంధీభవన్ వర్గాలు పేర్కొన్నాయి. ప్రజల వద్దకు పాలన కావాలా..? ఫాంహౌజ్ పాలన కావాలా..? అంటూ కాంగ్రెస్ అధికారిక హ్యాండిల్ ఐఎన్‌సీ తెలంగాణలో నిర్వహించిన 24 గంటల ఆన్‌లైన్ పోల్ సెల్ఫ్‌గోల్ అయిన విషయం తెలిసిందే. ఈ పోలింగ్‌లో పాల్గొన్న 67 శాతం మంది తమకు కేసీఆర్ పాలనే మళ్లీ కావాలని తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి మన్నె సతీశ్‌కు ఫోన్ చేసి.. తమది 420 పాలన అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయని, అటువంటి ఆరోపణల ట్రాప్‌లో మీరు (సోషల్ మీడియా విభాగం) పడిపోయి ఏకంగా పోలింగ్ నిర్వహించటం ఏమిటని మండిపడ్డట్టు తెలిసింది. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు కూడా ఫోన్ చేసి ఇదేనా మీరు పార్టీని నడిపే తీరు అని, పార్టీ అనుబంధ విభాగాల్లో ఏం జరుగుతున్నదో చూసుకోరా? అని నిలదీసినట్టు తెలిసింది .ఈ నేపథ్యంలోనే మీడియా ముందుకు వచ్చిన మన్నె సతీశ్ ఆన్‌లైన్ పోలింగ్ మీద వివరణ ఇచ్చారు. ప్రజల వద్దకు పాలన కావాలా..? ఫాంహౌజ్ పాలన కావాలా..? అని చాలా క్లుప్తంగా పోల్ పెట్టామని, ఇది పార్టీ గురించో.. ఏ నాయకుడి గురించో పెట్టలేదని.. వివరణ ఇచ్చారు.

## అధ్యక్షులుగా రాగుల శ్రీనివాస్



ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులుగా రాగుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా గీకురు చిరంజీవిని నియమిస్తున్నట్లు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ అందే బీరన్న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు రాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించినటువంటి పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని అలాగే పార్టీ నిర్మాణం కోసం పని చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు నాపై ఎంతో నమ్మకం ఉంచి నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు కామ్రేడ్ అందే బీరన్న కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సమతుల్య ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి - ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా కాజీపేటపట్టణం 62వ డివిజన్ సోమిడి కమ్యూనిటీహాల్లో మెడికవర్ హాస్పిటల్ సహకారంతో మెగాఉచిత హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రజలందరూ ఉద్యోగాల రీత్యా డ్యూటీ పనులలో లీనమై వారి ఆరోగ్యాన్ని సరిగా పట్టించుకోకపోవడంమే షుగర్,బీపీ, వంటి అనారోగ్య సమస్యలకుగురవుతున్నారని, అందరూ సమయానికి సమతుల్య ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేసి బీపీ, షుగర్,గుండెపరీక్షలు ఉచితంగా చూపించుకోవాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలందరూ ఈ క్యాంపును వినియోగించుకోవాలని, ప్రజల ఆరోగ్యాలకోసం ప్రజలకుసహకరిస్తూ ఈ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన మెడికవర్ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు. ఈకార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ,రజాలి కాజీపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళాఅధ్యక్షులు, యూత్ కాంగ్రెస్అధ్యక్షులు, మహిళలు, సోమిడి ప్రజలు మెడికవర్ వైద్య డిపార్ట్మెంట్ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



నేలకొండపల్లి వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం (వాసవి భవన్) నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు విచ్చేసి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా మాటూరి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా దోసపాటి అచ్యుత రామయ్య, అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శిగా భువనగిరి రామశేషయ్య, కోశాధికారిగా ఎర్ర నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు 7, సహాయ కార్యదర్శులు 7, సహాయ కోశాధికారులు 5, కార్యవర్గ సభ్యులు 4 సభ్యులుగాను, గౌరవ సలహాదారులు 6 సభ్యులు ప్రమాణస్వీకారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు, నేలకొండపల్లి ఆర్యవైశ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించినజె ఎస్ఆర్



ఉపాధి పనికి వెళ్లి తల్లి కూతుర్లు మృతి చెందడం కలచివేసిందిజె ఎస్ ఆర్ మమత పిల్లల్ని చూస్త కన్నీళ్లు కన్నీళ్లు పెట్టుకోవాల్సిందే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్న పేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఇటీవల ఉపాధి హామీ పనికి వెళ్ళి మట్టి కూలి మృతి చెందిన తల్లి కూతుర్లు సరోజన మమత లు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనపురెడ్డి సురేందర్ పరామర్శించారు వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి,కూలి పనికి వెళ్ళి తల్లి కూతుర్లు మరణించడం చాలా బాధాకరం అని,వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాంట్ చేశారు వారి కుటుంబానికి తన వంతుగా అండగా నిలుస్తాననీ ధైర్యంగా ఉండాలని అన్నారు, చిన్నారి స్కూల్ ఫీజులు చెల్లిస్తానని హామీ ఇచ్చారువీరి వెంట బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి,గ్రామ బీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులుపాల్గొన్నారు

## పంట నమోదు సమగ్రంగా ఉండాలి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య



పంట నమోదు సమగ్రంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య అన్నారు. రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం క్లస్టర్ గణేశ్వరం గ్రామంలో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామస్థాయిలో, క్లస్టర్ స్థాయిలో పంటల నమోదు సమగ్రంగా ఉండాలని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రైతులు పండించిన పంటలు విక్రయాలకు ఈ పంట నమోదు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక యాప్ ద్వారా డిజిటల్ క్రాప్ నమోదు ఎలా నమోదు చేస్తుందన్నది పరిశీలించారు. అనంతరం రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్న పంటలను ఆయన ఏఈఓ శిరిణ్మయితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. మొక్కజొన్న పై కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో టెక్నికల్ పవన్, ప్రత్యూష, ఏఈవో శిరిణ్మయి, రైతులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయానికి హుండీ బహుకరణ



ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి దేవాలయంలో భక్తుల కానుకలు వేసే నిమిత్తం హుండీ బహూకరణ. వివరాలు ఇలా ఉన్నాయి కోమటిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయానికి ఏపీఎం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఉద్యోగి పుక్కల్ల శ్రీనివాస్, శ్వేత 6 వేల రూపాయల విలువైన హుండిని ముదిరాజ్ కులస్తుల దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలం యాకయ్య, మల్లం అజయ్, పిట్టల అనిల్, అల్లి వెంకన్న, బొల్లె బోయిన నవీన్, నీలం వెంకన్న, పిట్టల శ్రవణ్,రవి, శ్రీను, శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ కల్వర్టు శాంక్షన్ చేయండి -జర్నలిస్ట్ విజయేందర్ రెడ్డి



బాగాయత్ వెంకట సాయి నగర్ కాలనీ బీరప్ప దేవాలయం వెనకాల మూసినాలపై బాక్స్ కలవర్ట్ సాంక్షన్ చేయాలని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటేల్ IAS ని కోరిన జర్నలిస్టు విజయేందర్ రెడ్డి వెంకట సాయి నగర్ కాలనీ ప్రజలు వారి గమ్య స్థానాలకు చేరాలంటే ఒకటి కెసిఆర్ నగర్ కాలనీ నుంచి అయినా వెళ్లాలి లేదా సాయి కృష్ణ నగర్ కాలనీ నుంచి అయినా వెళ్లాలి అలాగే వివిధ కాలనీ నుంచి బీరప్ప దేవాలయానికి వచ్చే భక్తులకు కూడా తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వర్షాకాలంలో హబ్సిగూడ నుంచి వరద నీరు అంతా కూడా మూసిలోకి వచ్చే అవకాశం ఉంది కాబట్టి వరద తీవ్రతను తట్టుకునే విధంగా బాక్స్ కల్వర్టు సాంక్షన్ చేస్తే ఆ నీరు అంతా కూడా మూసిలో కి వెళ్లే అవకాశం ఉందని లేకపోతే ఆ త్రీవత పెరిగితే లోతట్టు ప్రాంతం అయినటువంటి మా కాలనీలకు నీరు చేరే అవకాశం ఉందని జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వివరించారు. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా తగు చర్యలు చేపడతామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆర్ గోవింద్, సిహెచ్ శ్రీనివాస్గౌడ్, జి.అశోక్, నవీన్, ఐలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ బాగాయత్ కాలనీల అభివృద్ధి కృషి చేయాలని ఎమ్మెల్సీ సురభి వానిని కలిసిన విజయేందర్ రెడ్డి



బాగాయత్ కాలనీ వెంకట సాయి నగర్, బాలకృష్ణ నగర్, సాయి కృష్ణ నగర్ కాలనీలో డ్రైనేజీ లైను లేక మురుగునీరు రోడ్డుపై పారుతున్నాయని వాటి వలన కాలనీ ప్రజలకు విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని సురభి వానికి తెలియజేశారు అలాగే సిసి రోడ్లు లేక కాలనీ ప్రజలు ఎంతో ఇబ్బందుల గురవుతున్నారని ఎమ్మెల్సీ సురభి వాణి కి వివరించిన జర్నలిస్ట్ విజయేందర్ రెడ్డి ఈ మేరకు ఎమ్మెల్సీ సురభివాని మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కొరకు అధికారులకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేస్తానని వారు హామీ ఇచ్చారు

## కరెంటు షాక్ తో గీత కార్మికుడు మృతి



సంగెం మండలం ఆశాలపల్లి గ్రామంలో కరెంటు షాక్ తో మృతి చెందిన ఘటన శుక్రవారం రోజున చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్తే పతంగి రాజు (38) శుక్రవారం రాత్రి తాటి చెట్టు ఎక్కి తాటి కమ్మలు కోసే క్రమంలో అనుకోకుండా పక్కనున్న 11 కేవీ కరెంట్ తీగలు తాటి కమ్మలకు తగలడంతో షాక్ కు గురై అక్కడికక్కడే చెట్టు పైన మరణించడం జరిగింది. మృతునికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. భార్య మమత మాట్లాడుతూ నా భర్త మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ సద్వినియోగం చేసుకోండి- కుతుంబాక సునీల్ కుమార్.



ఖమ్మం నగరంలోని విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు సమర్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ పి.జి.డి.సి.ఎ కోర్స్ ద్వితీయ బ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు .25 మంది మహిళలకు కంప్యూటర్ కోర్స్ నందు ఉచితంగా శిక్షణను ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పించనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాయత్రి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ కుతుంబాక సునీల్ కుమార్ , సమర్తానం ట్రస్ట్ తెలంగాణ రాష్ట్రకో.ఆర్డినేటర్ నల్లపు శ్రావణ్ కుమార్ లు పాల్గొని ప్రసంగించారు . ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్య చాలా అవసరమని కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారికే మల్టీ నేషనల్ కంపెనీ లో ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని అన్నారు . రానున్న రోజుల్లో విదేశాలకు వెళ్ళవలసిన అవసరం లేదని పట్టుదల , కృషితో పాటు కష్టపడగలిగే వారికి మన రాష్ట్రంలోనే ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు . ఈ సందర్భంగా నల్లపు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మొదటి బ్యాచ్ లో 50% మంది ఉద్యోగంలో చేరడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని మహిళలు దీనిలో తక్కువ కాదు అని నిరూపించాలని ఆశించారు . అనంతరం విద్యార్థులకు బ్యాగులు, మెటీరియల్, నోట్స్ లు ఉచితంగా అందించారు . ఈ కార్ర్యమంలో తెలంగాణ గ్రాడుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్ , కోశాధికారి అవులూరి సౌమ్య , సీనియర్ అధ్యాపకులు సారిక ఉపేందర్ , వెర్సటైల్ ఐటి సొల్యూషన్స్ మేనేజర్ కల్లెపు అఖిల , సభ్యులు జర్పుల సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## జాంబవ వారసులం గ్రూపు ఆర్థిక చేయూత



ఆపదలో ఉన్నవారికి మేమున్నామంటూ సాయం చేస్తూ ఎందరికో బాసటగా నిలుస్తున్న జాంబవవారసులం గ్రూపు,ప్రమాదవశాత్తు మరణించిన సోమయ్య కుటుంబానికి శనివారం జాంబవ వారసులం గ్రూపు సభ్యులు తమ గ్రూపు సభ్యులు ద్వారా సేకరించిన 75 వేల రూపాయలను అందజేశారు. వివరాల్లోకెళితే ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కొలికపోగు సోమయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించటం జరిగింది. అతనికి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. సోమయ్య జాంబవవారసులం గ్రూపులో సభ్యుడుగా ఉండటంతో ఆ గ్రూపులోని సభ్యులు అందరూ కలిసి తలా కొంత జమచేయగా వచ్చిన 75,000 రూపాయలను కల్లూరు లోని యూనియన్ బ్యాంక్ లో సోమయ్య కూతురు కొలికపోగు శ్రీతపస్వి పేరు మీద ఫిక్సడ్ డిపాజిట్ చేయటం జరిగింది. అట్టి బాండ్ పేపర్ ను శనివారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో తహశీల్దార్ కోట రవికుమార్ చేతులమీదుగా సోమయ్య కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమయ్య కుటుంబ సభ్యులతో పాటు బొజ్జ గంగన్న, పేరెల్లి శ్రీను, కిన్నెర వెంకటేశ్వర్లు, తోటపల్లి జీవన్, కంచర్ల కర్నాకర్, కనకం సైదులు, మరికంటి కన్నారావు, కేదాస్ కృష్ణ, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపుల అంబేద్కర్, నెమలి కిషోర్, గురిజాల నరేష్, దాసరి చంద్రశేఖర్, తోళ్ల శ్రీను, పరిమల రాము, కోట జగదీష్, కాంపాటి ప్రభుదాస్, బాలమర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామ విజేతలకు చిరుకానుక






**అక్కన్నపేట 01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గొల్లకుంట గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో గతనెల సంక్రాంతి పండుగకు ముందు గొల్లకుంట గ్రామంలో గ్రామ మహిళలచే ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఆ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు సంక్రాంతి పండుగ రోజు ఇద్దామనే క్రమంలో కొన్ని అనివార్య కారణాలతో ఆ బహుమతులు అందజేయలేకపోయాం అని అక్కన్నపేట మండల బీసీ సెల్ అధ్యక్షుడు చింతల బాలరాజు అన్నారు అలాగే ఈరోజు అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆశీస్సులతో మా గ్రామం నుండి హుస్నాబాద్ నియోజకవర్గ ముగ్గుల పోటీలలో మా గ్రామ ఆడుపడుచులు ప్రథమ ద్వితీయ బహుమతులు గెల్చుకొని మా గ్రామం మా మండలం పేరును నిలబెట్టినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి ఇవాళ ఒక చక్కని వేదిక ఏర్పరచుకొని మా గ్రామంలో ముగ్గుల పోటీలో గెలిచిన వారికి హుస్నాబాద్ నియోజకవర్గంలో గెలిచిన మా గ్రామ ఆడపడుచులకు బహుమతులు ప్రధానం చేయడం అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఇరువై ఐదు వేల రెండు వందల రూపాయలు కాశబోయిన శ్రీనివాస్ కు ఇవ్వడం జరిగింది హుస్నాబాద్ లో ప్రథమ బహుమతి గెలుపొందిన ఇట్టబోయిన యాదలక్ష్మి ద్వితీయ బహుమతి గెలుపొందిన కాశబోయిన సంధ్యా గొల్లకుంట గ్రామ వివోఏ కాశబోయిన రాధిక అలాగే మండల బీసీ సెల్ అధ్యక్షుడు చింతల బాలరాజు తన సొంత ఖర్చులతో బహుమతులు గొల్లకుంట గ్రామ విజేతలకు అందజేయడం జరిగింది విజేతలుగా నిలిచిన కాశబోయిన రసన్య కాశబోయిన శ్రీవిద్య కాశబోయిన భాగ్యలక్ష్మి ఈ కార్యక్రమంలో గొల్లకుంట గ్రామ శాఖ అధ్యక్షుడు అనుమండ్ల రాజిరెడ్డి ఉపాధ్యక్షులు కాశబోయిన వెంకటరాజం మాజీ వార్డ్ మెంబర్ కాశబోయిన వెంకటయ్య ఇందిరమ్మ కమిటీ మెంబర్ నార్లపురం సోమయ్య బైరి సుగుణ కనకయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతరబోయిన రాజు నాగపురం సమ్మయ్య బెజ్జంకి కొమురయ్య యూత్ లీడర్ శ్రీనివాస్ ఉమ్మడి రైతు మిత్ర మండల డైరెక్టర్ కాశబోయిన వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సాగు భూములను పేదలకు పంపిణీ చేయాలి ఎంసిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు మర్రిపెల్లి మొగిలి




**కేసముద్రం, 01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** మండల కేంద్రంలో కేసముద్రం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 399/1, 349/3 లోని ప్రభుత్వానికి చెందిన సాగు భూములను గతంలో సాగుచేసిన రైతులకు పంపిణీ చేయాలని ఎంపీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. కేసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహసిల్దార్ దామోదర్ కు ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ కేసముద్రం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 399/1లో ఎ.50.00గుం.లు సర్వే నెంబరు 349/3లో ఎ.35.00గుం.లు మొత్తం ఎ.85 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఇట్టి భూమిలో 1994లో మా పార్టీ తరపున నిరుపేద రైతులు 50 మంది 30 నాగళ్లు పెట్టి దున్నామని చెప్పారు. ఆపై దున్నిన అనంతరం పచ్చజొన్న, ఆముదాల విత్తనాలను వేసి సాగు చేశామని చెప్పారు. మూడు వర్షాకాల సీజన్లలో నువ్వులు, పచ్చజొన్నలు, ఆముదాల పంటలను సాగు చేశామని తెలిపారు. అప్పట్లో అటవీశాఖాధికారులు తమ నాగళ్లు లాక్కెళ్లి తమపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఆ తర్వాత పంటలను సాగు చేయనీయకుండా అడ్డుకున్నట్లు ఆరోపించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అట్టి భూములు అలాగే ఉండిపోయాయని, అయితే మేము సాగు చేసిన భూములు పక్కాగా రెవెన్యూ భూములని అప్పట్లోనే గ్రామసభలో తేలినట్లు చెప్పారు. ఇట్టి భూమిని 1994లో సాగు చేసిన తమకే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉల్లి ప్రతాప్, ఉల్లి రాజేశ్వరరావు, పత్తి సాయిలు, మాదగొని వెంకన్న, ఎండి మైబు, నరసింహులు, దయ్యాల కుమారస్వామి, గణేష్, వినోద్, బిచ్యానాయక్, జవాజి వెంకన్న, పత్తి యాకయ్య, ఎస్.కె బనీషా, బి సూరయ్య, దేవ్లా తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా సెంటర్ ద్వారా ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి దుష్పచారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు - పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, 01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అంచలవారిగా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తూ, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు.ప్రజలు ఫామ్ హౌస్ పాలన-గడిల పాలన కోరుకోవడం లేదని ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వ పాలనను చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని తెలిపారు.అర్హత ఉన్న ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని వారికి మాట్లాడే అర్హత లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా సెంటర్లు పెట్టి ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి ప్రచారం చేస్తున్నారని, వారి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి రాలేదని, ప్రతిపక్ష నేతగా ఏడాది నుండి అసెంబ్లీ చూడలేదని, దళితుడిని సీఎం చేస్తానని మాట తప్పారని, కెసిఆర్ కుమార్తె కవితపై ఇప్పుడు మరో లిక్కర్ ఆరోపణలు రావడంతో వారి అంశాలు పక్క దారి పట్టించేలా మాట్లాడుతున్నారని అన్నారు. కుటుంబ కలహాలతో రైతు ఆత్మహత్య చేసుకుంటే, మా ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు అని, టిఆర్ఎస్ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించే నైతిహ హక్కు లేదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కెసిఆర్ కుటుంబం దేశాన్ని విడిచి పారిపోయే పరిస్థితి అని, కెసిఆర్ కుటుంబం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూని చేసిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు డబ్బులు ఇచ్చి నిలబెట్టిన ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని, కెసిఆర్ కుటుంబ పార్టీని బొందపెట్టడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రపంచంలోనే తప్పుడు వాగ్దానాలతో మోసపుచ్చారని ఇది జగమెరిగిన సత్యమని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ప్రజలను నట్టేట ముంచిన పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ సంవత్సరం తర్వతా బయటకు వచ్చి ప్రజలను తప్పుదారి పట్టించేలా మాట్లాడుతున్నారని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ఉసురుపోసుకున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అని తెలిపారు. అర్హులైన వారి లిస్టు ప్రజల ముందు పెట్టి, ప్రాధాన్యత క్రమంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నామని, విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామని అని, టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసిందని అన్నారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో 16 సీట్లు వస్తాయని ప్రచారం చేసుకున్నారని, కనీసం ఒక్క సీటు కూడా గెలవకపోవడం,7 స్థానాల్లో డిపాజిట్లు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు.

# రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో సమావేశం



**ఇనుగుర్తి, 01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** ఇనుగుర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో శనివారం ఎంపీడీవో హరిప్రసాద్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలంలో ఆరు ఎంపీటీసి స్థానాలు మాత్రమే ఉన్నాయని, జనాభా ప్రాతిపదికన ఎంపీటీసీ స్థానాలు పెంచాలని ఎంపీడీవో కు సభాముఖంగా వివరించి, వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ నాయకులు కూరెల్లి సతీష్,బైరు అశోక్ గౌడ్,బొబ్బిలి మహేందర్ రెడ్డి, కదిరి జగన్, పింగిలి శ్రీనివాస్,గండు నాగయ్య, కొట్టం రాము, చిన్నాల కట్టయ్య,పంజాల దేవరాజు,బేతమల్ల చంద్రయ్య, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గుజ్జునూరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతిని అవమానించిన సోనియాగాంధీ



**అక్కన్నపేట 01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పై సోనియా గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు అక్కన్నపేట మండల కేంద్రంలో బిజేపి పార్టీ గిరిజన మోర్చా అధ్యక్షుడు రైనా నాయక్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ దిష్టి బోమ్మ దహనం చేయడం జరిగింది ఒక ఆదివాసి మహిళ అయినటువంటి మన దేశానికి రాష్ట్రపతి గా సేవలు అందిస్తూ ద్రౌపతి ముర్ము మాట్లాడుతున్న సమయంలో వెరి బోరింగ్ నో కామెంట్స్ పూర్ లేడి అని అవహేళన చేసినటువంటి కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ బేషరుతుగా ద్రౌపతి ముర్ము కి యావత్ ఆదివాసి సమాజాన్ని కించపరిచినట్లే అని ఆదివాసిలను చిన్న చూపు చేసి చూసి హేళన చేయడం తగదని మురుము పైన పార్లమెంట్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని క్ష మాపణ చేప్పని యేడాల తండాలలో కాంగ్రెస్ నాయకులను ప్రజా క్షేత్రంలో బుద్ది చెప్తాం తండాలో తిరగనివ్వం అని పార్లమెంట్ లో రాష్ట్రపతి పైన మాట్లాడిన మాటలను వెనుకకు తీసుకుని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి జరిగే విధంగా సంచిత స్థానం కల్పిస్తూ ఒక దళిత ఆదివాసీ అయిన ద్రౌపతి మురుముని రాష్ట్రపతి చేస్తే అది జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ ఆమె పైన అనుచితమైన వ్యాఖ్యలను చేయడం వారిని అవమానించడం కాంగ్రెస్ పార్టీకి విజ్ఞతకు నిదర్శనం ఒక ఆదివాసి బిడ్డను అవమానపరిచిన సోనియా గాంధీ క్షమాపణ చెప్పాలని నిరసన దిష్టిబొమ్మ దాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ జనగామ వేణుగోపాలరావు మండల ప్రధాన కార్యదర్శిలు చెరుకు సంపత్ మడక రవి కుమార్ మండల ఎస్టి మోర్చా అధ్యక్షులు లావుడ్య రైనా నాయక్ గిరిజన నాయకులు నునావత్ మోహన్ నాయక్ తిరుపతి నాయక్ మాజీ సర్పంచ్లు బానోత్ రవీందర్ రాజు భూక్య తిరుపతి లక్పతి నాయక్ ప్రవీణ్ నాయక్ సారయ్య రాకేష్ వేణు శ్రీను శ్రీకాంత్ కన్నప్ప జాటోత్ శ్రీకాంత్ సమ్మన్న కనకయ్య మిట్టపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# లక్ష డప్పులు విజయవంతం చెయ్యాలి

**హుస్నాబాద్, 01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్) :** ఎమ్మార్పీఎస్



నాయకుల పిలుపు గోడ పత్రిక, కరపత్రం ఆవిష్కరణఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెలఏడు న తలపెట్టిన లక్షల డప్పులు, వేల గొంతులు కార్యక్రమాన్ని మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మాట్ల వెంకటస్వామి మాదిగ పిలుపునిచ్చారు రోజున స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో గోడపత్రికను, కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి, మాదిగలు మాది ఉప కులాల నాయకులు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారుఈ కార్యక్రమంలో నాయకులు లింగాల సాయన్న మాదిగ, కండె సుధాకర్ మాదిగ, కొమ్ముల భాస్కర్ మాదిగ, కొలుగూరి అశోక్, జన్నె రవి మాదిగ, బెజ్జంకి బాబు, కోడముంజ మహేందర్, బోయిని రాజశేఖర్, తాడూరి సురేష్, మాచర్ల, ఐలేష్, కొమ్ముల శ్రీనివాస్, చిట్యాల సంపత్, మ్యాక రమేష్, రాయికుంట మహేష్, రాయికుంట సంపత్ తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ ప్రజ్ఞోత్సవ పోటీలు




**చిల్పూర్ 01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):** జనగామ జిల్లా చిలుపూర్ మండలం చిన్న పెండ్యాల ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ ఆధ్వర్యంలో ప్రజ్ఞోత్సవ పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కేంద్రంలోని 26 పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈఓ గోవర్ధన్ మాట్లాడుతూ ఒకటి రెండవ తరగతిలోని విద్యార్థులను జూనియర్స్ గా మూడు నుండి ఐదోవతరగతి విద్యార్థిని విద్యార్థులను సీనియర్స్ గా గుర్తిస్తారని. ప్రజ్ఞోత్సవపోటీల ముఖ్య ఉద్దేశం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నటువంటి చిన్నపిల్లల్లో ఉన్నటువంటి ప్రతిభ పాఠాలను, నైపుణ్యాలను,సాంస్కృతిక, నాటికల ద్వారా వ్యక్తిత్వ జ్ఞానాన్ని,చదువు పట్ల-కలల పట్ల ఉన్నటువంటి శ్రద్ధ పట్టుదల కార్యదీక్షతను గుర్తించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రజ్ఞా పోటీలను నిర్వహిస్తున్నామని. గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈ పోటీలు నిర్వహిస్తున్నావన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దాసరి గోవర్ధన్. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గుడిమల్ల సంపత్, కేతిరెడ్డి నరసింహారెడ్డి,ప్రాథమిక పాఠశాల చిన్న పెండ్యాల ప్రధానోపాధ్యాయురాలు గౌసియా,కమిటీ మెంబర్స్ గా అశోక్, రాజా సురేందర్ రెడ్డి, కేకే మూర్తి,వేణు,అనూజ




రమాదేవిలు జడ్జీలుగా రాంబాబు,ప్రకాష్,గౌసియా, వెంకటయ్య,శోభారాణి, రమణ,వి విధపాఠశాలల ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

# యాపిల్‌ను కొందరు పొరపాటున కూడా తినకూడదంటా

హెల్త్ న్యూస్,01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):రోజుకు ఒక్క యాపిల్ అయినా సరే తినాలంటారు. ఒక్క యాపిల్ తింటే డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదంటారు. యాపిల్ పండులో విటమిన్లు, ఫైబర్, ఐరన్, పొటాషియం, మెగ్నిషియం, కాపర్, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అనేక ప్రయోజనాల్ని అందిస్తాయి. రోజూ ఒక యాపిల్ తింటే చాలా రోగాలను దూరం చేసుకోవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచడంలో, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, ఎన్నో ప్రయోజనాలున్నప్పటికీ యాపిల్ కొంతమందికి హానికరం. కొన్ని సమస్యలతో బాధపడేవారు యాపిల్ తీసుకోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. యాపిల్ ఎవరు తినకూడదో తెలుసుకుందాం.



**జీర్ణ సమస్యలు**

ఈ రోజుల్లో చాలా మంది గ్యాస్, ఎసిడిటీ, కడుపు నొప్పి, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారు. ఇలాంటి వారు యాపిల్‌ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. ఎక్కువగా తీసుకోవడం మానేయాలి. యాపిల్ పండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే, జీర్ణ సమస్యలతో బాధపడేవారు ఎక్కువ మోతాదులో తింటే గ్యాస్, కడుపు నొప్పి, కడుపులో తిమ్మిరి వంటి సమస్యలతో బాధపడతారు. ఇలాంటి పరిస్థితుల్లో వైద్యుణ్ని సంప్రదించడం మేలు.

**మధుమేహ రోగులు**

మధుమేహ వ్యాధిగ్రస్తులు యాపిల్స్‌ను ఎక్కువగా తీసుకోవడం మానుకోవాలి. వాస్తవానికి, యాపిల్ చాలా ఎక్కువ సహజ చక్కెరను కలిగి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో డయాబెటిక్ రోగులు దానిని తీసుకునే ముందు తప్పనిసరిగా డాక్టర్ సలహా తీసుకోవాలి.

**అతిసారం సమస్య**

డయేరియాతో బాధపడేవారు యాపిల్‌ని ఎక్కువ తినకూడదు. వాస్తవానికి, ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో దీన్ని తీసుకోవడం వల్ల డయేరియా సమస్య మరింత పెరుగుతుంది. విరేచనాలు, వాంతులు ఎక్కువయ్యే ప్రమాదముంది. అందుకే యాపిల్‌ని ఈ సమస్యతో బాధపడేవారు తినకూడదు.

**ఊబకాయంతో బాధపడుతున్న వ్యక్తులు**

ఈ రోజుల్లో చాలా మంది అధిక బరువు, ఊబకాయం సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్యలతో బాధపడేవారు యాపిల్‌ను ఎక్కువగా తినకూడదు. యాపిల్ పండులో కేలరీలు, చక్కెర అధికంగా ఉంటుంది. దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. ఒకవేళ బరువు తగ్గాలనుకునేవారు యాపిల్ పండ్లు తినడం వల్ల ఎక్కువ కేలరీలు లభిస్తాయి. వీటిని బర్న్ చేయడం చాలా కష్టం. అందుకే ఇలాంటి వారు తక్కువ పరిమాణంలో యాపిల్ తీసుకోవడం మేలు.

**అలెర్జీ సమస్య**


ఈ రోజుల్లో చాలా మంది అలెర్జీ సమస్యలతో బాధపడుతున్నారు. అంతేకాకుండా కొంతమందికి యాపిల్ తీసుకోవడం వల్ల అలర్జీ సమస్యలు రావచ్చు. దీని కారణంగా, చర్మంలో దురద, దద్దుర్లు , వాపు వంటి సమస్యలను ఎదుర్కొంటారు. శ్వాస తీసుకోవడంలో కూడా ఇబ్బందులు తలెత్తవచ్చు. అందుకే ఇలాంటి వారు యాపిల్ తినకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు.

**యాపిల్ ఎప్పుడు తినాలంటే?**

యాపిల్‌లో పోషకాలే కాదు.. యాసిడ్స్ కూడా ఉంటాయి. రాత్రి వేళ యాపిల్ తిన్నట్లయితే కడుపులో ఆమ్ల స్థాయిలు పెరుగుతాయి. యాపిల్‌లో వుండే పెక్టిన్ అనే ఫైబర్ జీర్ణ వ్యవస్థపై భారం పడేలా చేస్తుంది.పెక్టిన్ వల్ల ఎసిడిటీ కూడా ఏర్పడుతుంది. అందుకే.. యాపిల్‌ను ఉదయం టిఫిన్ తిన్న తర్వాత తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. రాత్రి వేళల్లో యాపిల్ తినకపోవడమే మేలు.

# హార్ట్ ఎటాక్ రావద్దు అంటే వీటిని రోజూ తినాల్సిందే..!

హెల్త్ న్యూస్,01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): మారిన ఆహారపు అలవాట్లు, నిత్యం ఒత్తిడిని ఎదుర్కొంటుండడం, అనారోగ్య సమస్యలు, వంశపారంపర్య సమస్యలు, పొగతాగడం, మద్యం సేవించడం.. ఇలా చెప్పుకుంటూ పోతే గుండె పోటు వచ్చేందుకు కారణాలు ఎన్నో ఉంటున్నాయి. గుండెపోటు వస్తే మాత్రం ఇప్పుడు చాలా మంది బతకడం లేదు. అయితే గుండెపోటులో పలు రకాలు ఉంటాయి. సాధారణ గుండె పోటు అయితే మొదటి గంటలో వైద్య చికిత్స అందిస్తే రోగి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. ప్రాణాపాయం తప్పుతుంది. అయితే కార్డియాక్ అరెస్ట్ వస్తే మాత్రం ఎవరూ ఏమీ చేయలేరు. ప్రాణాలు పోతాయి. చాలా మందికి కార్డియాక్ అరెస్ట్ వస్తోంది. అందుకనే చనిపోతున్నారు. అయితే హార్ట్ ఎటాక్ రావొద్దు అనుకుంటే పలు ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇక ఆ ఆహారాలు ఏమిటంటే..



**వెల్లుల్లి..**

వెల్లుల్లిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఉదయం పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను దంచి అలాగే తినేయాలి. అనంతరం ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగాలి. ఇలా చేస్తే కొలెస్ట్రాల్, బీపీ తగ్గుతాయి. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చేయడంలో వెల్లుల్లి ఎంతగానో ఉపయోగపడుతుంది. పసుపు కూడా గుండె ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. ఇది రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టనీయదు. దీంతో హార్ట్ ఎటాక్ రాదు. రోజూ రాత్రి పాలలో పసుపు కలుపుకుని తాగుతుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**గ్రీన్ టీ :** రోజూ 1-2 కప్పుల గ్రీన్ టీని తాగేవారిలో కూడా గుండె పోటు రాదని అధ్యయనాలు చెబుతున్నాయి. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాదు. కనుక గ్రీన్ టీని రోజూ తాగాలి. అయితే 2 కప్పులకు మించకూడదు. ఇక అవిసె గింజలు, చియా సీడ్స్ ను తినడం వల్ల కూడా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ఈ రెండు రకాల గింజల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్, బీపీని తగ్గించడంలో సహాయ పడతాయి. కనుక రోజూ గుప్పెడు అవిసె గింజలు లేదా చియా సీడ్స్‌ను తినాలి. దీంతో ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

**దాల్చిన చెక్క..**

దాల్చిన చెక్కను రోజూ తీసుకుంటున్నా కూడా కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీని వల్ల శరీరంలో ట్రై గ్లిజరైడ్స్ కూడా తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా ఉంటుంది. దాల్చిన చెక్క పొడిని మీరు తినే ఆహారంపై చల్లి తినవచ్చు. లేదా ఓట్ మీల్, పెరుగు, టీ, కాఫీ వంటి వాటిలో కలిపి తాగవచ్చు. దీంతో గుండెను రక్షించుకోవచ్చు. అలాగే బాదంపప్పు, వాల్ నట్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నిషియం, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి గుండె పోటు రాకుండా చూస్తాయి. కాబట్టి రోజూ గుప్పెడు బాదంపప్పు లేదా వాల్ నట్స్‌ను తినాలి. అలాగే పాలకూర, తోటకూర వంటి ఆకుకూరలను ఆహారంలో భాగం చేసుకోవాలి. దీని వల్ల కూడా గుండె పోటు రాకుండా ఉంటుంది. ఈ విధంగా పలు ఆహారాలను తింటుంటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# రోజూ ఒక కప్పు మందార పువ్వుల టీని తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?

హెల్త్ న్యూస్,01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): మన చుట్టూ ప్రకృతిలో అనేక రకాల మొక్కలు పెరుగుతుంటాయి. వాటిల్లో మందార పువ్వు మొక్క కూడా ఒకటి. ఇవి అనేక రకాలు ఉంటాయి. అయితే ఒకే రెక్క కలిగిన ఎరుపు రంగు మందార పువ్వుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. మందార పువ్వులను ఎండబెట్టి వాటితో టీ తయారు చేసుకుని తాగవచ్చు. ఈ విధంగా రోజూ తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. మందార పువ్వుల టీని తాగితే తాజాగా అనిపిస్తుంది. ఈ పువ్వుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. కనుక ఈ పువ్వులతో టీ తయారు చేసి తాగితే మనకు అనేక పోషకాలు లభించడంతోపాటు అనేక రోగాలు కూడా నయమవుతాయి. మందార పువ్వుల టీని కనీసం రోజుకు 1 కప్పు అయినా తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చు.

**బీపీ తగ్గుతుంది..**

మందార పువ్వుల టీలో యాంటీ



ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలోని కణాలు డ్యామేజ్ అవకుండా కాపాడుతాయి. దీంతోపాటు వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. మందార పువ్వుల టీని తాగడం వల్ల అధిక రక్తపోటు తగ్గుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజుకు ఒక కప్పు మందార పువ్వుల టీని తాగితే సిస్టోలిక్, డయాస్టోలిక్ బీపీ తగ్గుతుంది. అందువల్ల మందార పువ్వుల టీ బీపీ రోగులకు ఎంతగానో మేలు చేస్తుందని చెప్పవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

మందార పువ్వుల టీని సేవించడం వల్ల కేవలం బీపీ తగ్గడం మాత్రమే కాదు కొలెస్ట్రాల్ లెవల్స్ కూడా తగ్గుతాయి. మన శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్స్ ఉంటాయి. ఒకటి ఎల్‌డీఎల్. దీన్నే చెడు కొలెస్ట్రాల్ అంటారు. ఇంకొకటి హెచ్‌డీఎల్. దీన్ని మంచి కొలెస్ట్రాల్ అంటారు. మందార పువ్వుల టీని తాగితే ఎల్‌డీఎల్ తగ్గుతుంది. హెచ్‌డీఎల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. మందార పువ్వుల టీని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. కనుక బరువు తగ్గాలని చూస్తున్న వారికి ఈ టీ ఎంతగానో మేలు చేస్తుంది. బరువును నియంత్రణలో ఉంచుతుంది. కాబట్టి ఈ టీని రోజూ సేవించాలి.

**లివర్ క్లీన్ అవుతుంది..**

మందార పువ్వుల టీలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి లివర్ లోని వ్యర్థాలను బయటకు పంపి డిటాక్స్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. తరచూ మందార పువ్వుల టీని సేవిస్తుంటే లివర్‌ను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించుకోవచ్చు. దీంతో శరీరంలోని వ్యర్థాలను లివర్ మరింత సమర్థవంతంగా బయటకు పంపుతుంది. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. మందార పువ్వుల టీని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మనం తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. దీంతోపాటు కడుపు ఉబ్బరం, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. మందార పువ్వుల టీలో లాక్సేటివ్ గుణాలు ఉంటాయి. కనుక మలబద్ధకం తగ్గుతుంది. రోజూ సుఖ విరేచనం అవుతుంది.

**షుగర్ లెవల్స్ తగ్గుతాయి..**

మందార పువ్వుల టీలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేసి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వ్యాధులను రాకుండా చూస్తుంది. ఈ టీలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చు. మందార పువ్వుల టీని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారు ఈ టీని రోజూ సేవిస్తుండడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ఇలా మందార పువ్వుల టీని సేవించడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక రోజూ ఒక కప్పు తాగడం మరిచిపోకండి.



# క్రీడలు





## కోహ్లీకి ఆ అవసరమే లేదు.. ఆ విషయంలో తనను కొట్టేవాడే లేడు: అంబటి రాయుడు




స్పోర్ట్స్ న్యూస్,01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): ఇటీవల టెస్టుల్లో భారత్ పేలవ ప్రదర్శన చేస్తుండటంతో బీసీసీఐ.. ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో రోహిత్ శర్మ, కోహ్లీ, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా లాంటి ప్లేయర్లు మళ్లీ రంజీల బాట పట్టారు. అయితే ఇక్కడ కూడా చాలా మంది ప్లేయర్లు ఆశించిన మేర రాణించలేకపోయారు. తాజాగా విరాట్ కోహ్లీ సైతం 12 ఏళ్ల తర్వాత రంజీ మ్యాచ్ ఆడాడు. అందులోనూ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. అయితే స్టార్ ప్లేయర్లు దేశవాళీ క్రికెట్ ఆడటంపై భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు స్పందించాడు. ముఖ్యంగా విరాట్ కోహ్లీ లాంటి స్టార్ ప్లేయర్‌కు దేశవాళీ క్రికెట్ ఆడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చాడు. అతడి టెక్నిక్‌లో ఎలాంటి లోపం లేదని.. కాస్త విరామం తర్వాత కోహ్లీ మళ్లీ ఫ్రెష్‌గా తిరిగొస్తాడని వ్యాఖ్యానించాడు.

"ప్రస్తుతం విరాట్ కోహ్లీకి రంజీ ట్రోఫీలో మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదు. 81 సెంచరీలు చేసిన సమయంలో అతడి బ్యాటింగ్ టెక్నిక్ అద్భుతంగా ఉంది. దాన్నే కంటిన్యూ చేస్తే చాలు. ఎవ్వరూ అతడిపై ఒత్తిడి తీసుకురావొద్దు. విరాట్‌కు కాస్త సమయం కావాలి. అతడి లోపల పరుగులు చేయాలనే ఆకలి ఇంకా ఉంది. కోహ్లీపై నమ్మకం ఉంచి గౌరవించాలి. అతడిని ఒంటరిగా వదిలేయాలి" అని రాయుడు పేర్కొన్నాడు.

కాగా ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విరాట్ ఆశించిన మేర రాణించలేకపోయాడు. పెర్త్ టెస్టులో సెంచరీ చేసినా.. మిగతా మ్యాచ్‌లలో మాత్రం విఫలమయ్యారు. 5 టెస్టుల్లో కలిపి.. 23.75 సగటుతో 190 రన్స్ మాత్రమే చేశాడు. దీంతో కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు అతడు ఫామ్‌లోకి రావాలనే పట్టుదలతో రంజీ బాట పట్టాడు. కానీ రైల్వేస్‌తో మ్యాచ్‌లో ఆరు పరుగులు మాత్రమే చేసి ఔట్ అయ్యాడు. ఇక భారత్.. ఫిబ్రవరి 6 నుంచి ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ఆడనుంది. దీంతో త్వరలో అతడు భారత జట్టుతో కలవనున్నాడు. ఆ తర్వాత ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ షురూ కానుంది.

## ఛాంపియన్స్ ట్రోఫీలో సెమీ ఫైనల్, ఫైనల్ చేరే జట్లివే..! ఆ జట్టుకు షాకిచ్చిన మాజీలు..

స్పోర్ట్స్ న్యూస్,01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి సమయం ఆసన్నమవుతోంది. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు టోర్నీ జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. వన్డే ప్రపంచకప్ 2023 పాయింట్ల పట్టికలో టాప్-8లో నిలిచిన 8 జట్లు ఇందులో పాల్గొంటున్నాయి. దీని గురించి ఇప్పటికే అంచనాలు మొదలయ్యాయి. ఈ జట్టు ఫైనల్ చేరుతుంది? ఈ జట్లు సెమీ ఫైనల్ చేరతాయి? అనే ప్రెడిక్షన్లు జోరందుకున్నాయి. తాజాగా ఈ జాబితాలో భారత మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి, ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్‌లు చేరిపోయారు.

ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్, భారత్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, అఫ్ఘానిస్థాన్, ఇంగ్లాండ్‌లు పాల్గొంటున్నాయి. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో పాకిస్థాన్ బరిలోకి దిగనుంది. ఐసీసీ రివ్యూ షోలో రవిశాస్త్రి మాట్లాడుతూ, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, భారత్, ఆస్ట్రేలియా జట్లు సెమీ స్ చేరతాయని అంచనా వేశాడు. అంతేకాకుండా వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్‌లో తలపడ్డ భారత్-ఆస్ట్రేలియాలను దాటుకుని.. ఇతర జట్లు ఫైనల్ చేరడం కష్టమే అని అంచనా వేశాడు. పాకిస్థాన్ సెమీస్ చేరడం కష్టమే అని రవిశాస్త్రి




అంచనా వేశాడు.

రవిశాస్త్రి వ్యాఖ్యలతో రికీ పాంటింగ్ అంగీకరించాడు. అయితే ఇదే సమయంలో పాకిస్థాన్‌ను తక్కువ అంచనా వేయొద్దని.. రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. ఇటీవలి కాలంలో నిలకడగా ఆడుతున్న జట్టు ఏదైనా ఉందంటే.. అది పాకిస్తాన్ అని పాంటింగ్ అన్నాడు. వన్డే క్రికెట్లో ప్రస్తుతం వారి ప్రదర్శన అద్భుతంగా ఉందని కొనియాడాడు.

## ఇది అన్యాయం.. మేం గెలిచేవాళ్లం

స్పోర్ట్స్ న్యూస్,01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌ను భారత్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. శుక్రవారం పుణే వేదికగా జరిగిన నాలుగో టీ20లో 15 రన్స్ తేడాతో టీమిండియా విజయం సాధించింది. దీంతో సిరీస్‌లో 3-1తో ఆధిక్యం సంపాదించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 181 రన్స్ చేసింది. అనంతరం ఇంగ్లాండ్‌ను 166 రన్స్‌కి ఆలౌట్ చేసింది. అయితే, ఈ మ్యాచ్‌లో భారత జట్టు తీసుకున్న నిర్ణయంపై ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. బ్యాటింగ్ చేస్తుండగా భారత బ్యాటర్ శివమ్ దూబె తలకు బలమైన గాయం కావడంతో కంకషన్‌కు గురి కాగా.. అతడి ప్లేసులో హర్షిత్ రాణా తుది జట్టులోకి వచ్చాడు. 3 వికెట్లు పడగొట్టి మ్యాచ్ విన్నింగ్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. దీనిపై ఇంగ్లాండ్ కెప్టెన్




జోస్ బట్లర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అయిన శివమ్ దూబె స్థానంలో స్పెషలిస్ట్ పేసర్ అయిన హర్షిత్ రాణాను ఎలా ఆడిస్తారని వ్యాఖ్యానించాడు.'నిజానికి మేం ఈ మ్యాచ్‌లో గెలవాల్సింది. కానీ, కంకషన్ నిర్ణయం మా ఓటమికి కారణమైంది. ఈ సబ్‌స్టిట్యూట్‌ను మేం అస్సలు అంగీకరించం' అని జోస్ బట్లర్ అన్నాడు.

'ఇది ఏమాత్రం సరైన రిప్లేస్‌మెంట్ కాదు. శివమ్ దూబేకు హర్షిత్ రాణా అస్సలు సరిపోలే ఆటగాడు కాదు. ఈ కంకషన్ సబ్‌స్టిట్యూట్‌ను మేం అంగీకరించం. ఒకవేళ మేం దీన్ని అంగీకరించాలంటే.. శివమ్ దూబే గంటకు 25 మైల్స్ వేగంతో బౌలింగ్ చేయాలి. అదే సమయంలో హర్షిత్ రాణా తన బ్యాటింగ్‌ను మెరుగుపరుచుకోవాలి' అని జోస్ బట్లర్ చెప్పుకొచ్చాడు.

తమను సంప్రదించకుండానే.. భారత జట్టు హర్షిత్ రాణాను కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దించిందని బట్లర్ చెప్పాడు. తాను ఔటయ్యాకే హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్ అనే విషయం తెలిసిందని పేర్కొన్నాడు. దీనిపై అంపైర్లను ప్రశ్నించగా, కంకషన్ రిప్లేస్‌మెంట్ అని బదులిచ్చారని బట్లర్ వివరించాడు. మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్‌తో ఈ విషయంపై మాట్లాడుతామని, మాకు ఉన్న కొన్ని సందేహాలపై స్పష్టత ఇవ్వాలని అడుగుతామని బట్లర్ అన్నాడు.

## కోహ్లీ వద్దకు దూసుకెళ్లిన ముగ్గురు ఫ్యాన్స్..

స్పోర్ట్స్ న్యూస్,01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):భారత రన్



మెషీన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 12 ఏళ్ల తర్వాత రంజీ మ్యాచ్ ఆడిన విషయం తెలిసిందే. రైల్వేస్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో కోహ్లీ.. ఢిల్లీ తరఫున బరిలోకి దిగాడు. దిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరిగింది. అతడిని చూసేందుకు వచ్చిన ఫ్యాన్స్‌తో స్టేడియం నిండిపోయింది. అయితే అందుకు తగ్గట్లుగానే ఢిల్లీ క్రికెట్ సంఘం సైతం ఏర్పాట్లు చేసింది. పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసింది. ఎన్ని ఏర్పాట్లు చేసినా.. స్టేడియంలో భద్రతా వైఫల్యం కనిపించింది. సెక్యూరిటీ సిబ్బందిని దాటుకుని మరీ కొందరు ఫ్యాన్స్.. విరాట్ కోహ్లీ కోసం మైదానంలోకి దూసుకొచ్చారు. శనివారం విరాట్ కోహ్లీ ఫీల్డింగ్ చేస్తుండగా.. ముగ్గురు అభిమానులు అతడి వైపు పరిగెత్తుకుంటూ వెళ్లారు. విరాట్ పాదాలను తాకేందుకు యత్నించారు. దీంతో మైదానంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. వెంటనే గ్రౌండ్ సిబ్బంది, పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. ఇక తొలి రోజు ఆటలోనూ ఓ అభిమాని మైదానంలోకి ప్రవేశించాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. అయితే ఇలా ఫ్యాన్స్.. స్టేడియంలోకి దూసుకురావడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఒకే మ్యాచ్‌లో రెండు సార్లు ఇలాంటి ఘటనలు జరగడమేంటని.. భద్రతా సిబ్బంది ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఇక ఈ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు రైల్వేస్‌పై ఇన్నింగ్స్ 19 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో రైల్వేస్.. 241 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో ఢిల్లీ 374 పరుగులు చేసింది. ఆ తర్వాత 133 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆడిన రైల్వేస్ 114 పరుగులకే కుప్పకూలింది. దీంతో విరాట్ కోహ్లీకి రెండో సారి బ్యాటింగ్ చేసే అవకాశం దక్కలేదు. తొలి ఇన్నింగ్స్‌లో అతడు 6 పరుగులు మాత్రమే చేసి ఔట్ అయ్యాడు. దీంతో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ చూడటానికి వచ్చిన ఫ్యాన్స్ నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది.

క్రాంతి
ఆదివారం 02 ఫిబ్రవరి 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com

# శ్రీలీల డేట్స్ ఖాళీ లేవట..
## రవితేజ మాస్ జాతర షూట్ పరిస్థితేంటో మరి..?



మూవీ న్యూస్,01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల . లీడింగ్ హీరోలతో నటిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్న ఈ భామ చేస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి రవితేజ 75 టాలీవుడ్ యాక్టర్ రవితేజ హీరోగా నటిస్తోన్న ఈ మూవీ మాస్ జాతర టైటిల్‌తో వస్తోంది.

రవితేజ గాయం నుంచి కోలుకోవడంతో తిరిగి షూట్‌లో పాల్గొంటున్నాడు. అయితే చిత్రయూనిట్‌ను ఓ విషయం కలవరపెడుతోందట. శ్రీలీల డేట్స్ సర్దుబాటు చేసుకోలేక కొంచెం డైలామాలో పడిపోయిందన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో మాస్ జాతర షెడ్యూల్‌కు టైం కేటాయించే పరిస్థితిలో లేదట. ఈ నేపథ్యంలో శ్రీలీలకు సంబంధించిన చాలా సన్నివేశాలు పెండింగ్‌లో ఉండిపోవడంతో.. మాస్ జాతర చిత్రీకరణ ఆలస్యమవుతోందని ఇన్‌సైడ్ టాక్.


బాలీవుడ్ డెబ్యూ తోపాటు 2025 క్యాలెండర్ ఇయర్‌తో బిజీగా షెడ్యూల్ పెట్టుకుంది శ్రీలీల. మరి డేట్స్ సర్దుబాటు చేసుకుని మాస్ జాతర షూట్‌కు టైం ఇస్తుందా..? లేదా..? అనేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఈ సినిమాతో సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. పేరు లక్ష్మణ భేరి.. ఆదాయం చెప్పను తియ్.. ఖర్చు లెక్క జెయ్యన్.. రాజ్యపూజ్యం అన్ లిమిటెడ్..అవమానం జీరో అంటూ ఇప్పటికే ఓ అప్‌డేట్ ఇచ్చి సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు.

ఈ మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.

# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ సెట్స్ మీదకి వెళ్లేది అప్పుడే.!

మూవీ న్యూస్,01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. గత ఏడాది దేవర సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు తారక్. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా వరల్డ్ వైడ్‌గా రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ తో తారక్ సినిమా చేయబోతున్నాడు. #NTRNeel గా రానున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.



ఈ క్రమంలోనే ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్ ఈ నెలలోనే పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. ఫిబ్రవరి రెండో వారం లేదా మూడో వారంలో షూటింగ్ మొదలు కాబోతున్నట్లు సమాచారం. ఈ మేజర్ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు పలువురు అగ్ర తారాలు షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం తారక్ వార్ 2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈ షూటింగ్ అనంతరం నీల్ ప్రాజెక్ట్ మీదా ఫోకస్ చేయనున్నాడు తారక్.

# ఓవర్సీస్‌లో భారీ స్థాయిలో విజయ్
## జననాయగన్ రిలీజ్..

మూవీ న్యూస్,01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): కోలీవుడ్ స్టార్ యాక్టర్ దళపతి విజయ్ తమిళనాడులో ఓ వైపు వచ్చే అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని తన పొలిటికల్ పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకెళ్తూనే.. మరోవైపు అభిమానుల కోసం సినిమాను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. విజయ్ ప్రస్తుతం దళపతి 69 సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే.



జన నాయగన్ (ప్రజల నాయకుడు) టైటిల్ తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు కార్తీ (ఖాకీ) ఫేం హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్నాడు. రిపబ్లిక్ డే కానుకగా విడుదల చేసిన ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ మూవీ ఓవర్సీస్ రైట్స్‌కు రికార్డు స్థాయిలో ధర వచ్చిందన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది.

తాజా కథనాల ప్రకారం జననాయగన్ ఓవర్సీస్ రైట్స్‌కు ఏకంగా రూ.75 కోట్లు పలికినట్టు ఇన్‌సైడ్ టాక్. విజయ్‌కు ఖండాంతరాల్లో ఎలాంటి క్రేజ్ ఉందో ఈ ఒక్క విషయంతో అర్థం చేసుకోవచ్చు. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మిస్తోంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.

# 59 ఏళ్ల వయసులో మూడో పెళ్లికి సిద్ధమైన స్టార్ హీరో..?

మూవీ న్యూస్,01 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేదనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది.



బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.

కాగా, ఆమీర్ ఖాన్‌కు ఇప్పటికే రెండు వివాహాలైన విషయం తెలిసిందే. 1986లో రీనా దత్తాను ఆమీర్ పెళ్లి చేసుకున్నారు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు ఐరా ఖాన్, జునైద్ ఖాన్ ఉన్నారు. ఐరాకు ఇటీవలే పెళ్లైంది కూడా. ఇక రీనా దత్తా – ఆమీర్ జంట 2002లో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత 2005లో చిత్ర నిర్మాత అయిన కిరణ్‌రావును వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు ఆజాద్ ఉన్నాడు. ఆ పిల్లాడు సరోసగీ ద్వారా జన్మించాడు. అయితే, కిరణ్ రావుతో కూడా ఆమీర్ విడాకులు తీసుకున్నాడు. 15 ఏళ్ల వివాహ బంధానికి 2021లో ముగింపు పలికారు. ఈ క్రమంలోనే మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ 59 ఏళ్ల వయసులో ముచ్చటగా మూడో పెళ్లికి సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తోంది.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com